సాహితీ నిత్య నూతన సాహిత్య వేదిక
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

వార్త న్యూస్ యాప్
డౌన్లోడ్ చేసుకోండి
DOWNLOAD
: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
17-10-2025,శుక్రవారం



## నైరుతి రుతుపవనాల ప్రభావం మూడు రోజులు వర్షాలు

**హైదరాబాద్, అక్టోబర్17:**తెలంగాణ రాష్ట్రంలో వాతావరణ పరిస్థితులు ఒక్కసారిగా మారబోతున్నాయి. రానున్న మూడు రోజుల పాటు పలు జిల్లాల్లో వర్షాలు పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. నైరుతి రుతుపవనాల తిరోగమనం,వలన వాతావరణంలోమార్పులు వస్తున్నాయని అధికారులు తెలిపారు.ఇప్పటికే కొన్ని జిల్లాల్లో ఆకాశం మేఘావృతమై ఉండగా,ఎడతెరపి చినుకులు పడుతున్నాయి.వాతావరణ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం,తెలంగాణ పై నైరుతి రుతుపవనాలు పూర్తిగా వెనుదిరుగుతున్నాయి.ఈ రుతుపవనాల ముగింపుతోపాటు,ఈశాన్య రుతుపవనాలు దక్షిణ భారత రాష్ట్రాల్లోకి ప్రవేశించేందుకు అనుకూల పరిస్థితులు ఏర్పడుతున్నాయి.ఈదురు గాలులు వీచే అవకాశముందని ఈ రెండు రుతుపవనాల మార్పుల దశలో వాతావరణంలో అస్థిరత ఏర్పడి,రాబోయే మూడు రోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని నిపుణులు వెల్లడించారు.ముఖ్యంగానిజామాబాద్,ఖమ్మం,నల్గొండ,సూర్యాపేట,వరంగల్,హనుమకొండ,కామారెడ్డి జిల్లాల్లో వర్షాల ప్రభావం ఎక్కువగా కనిపించనుంది.ఈ ప్రాంతాల్లో మోస్తరు వర్షాలతో పాటు గంటకు 40 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీచే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరించింది.ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

# బీసీ రిజర్వేషన్లపై బంద్‌లో అందరూ పాల్గొనాలి

**హైదరాబాద్,అక్టోబర్17:**తెలంగాణలో వెనుకబడిన తరగతుల రిజర్వేషన్ల అంశంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకీలక వ్యాఖ్యలు చేశారు.రేపు (శనివారం) జరగబోయే బీసీల రిజర్వేషన్ల బంద్‌లో ప్రజలందరూ పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన భారతీయ జనతా పార్టీ మరియు గతంలో అధికారంలో ఉన్న భారత్ రాష్ట్ర సమితి పార్టీలపై విమర్శలు ఎక్కుపెట్టారు.భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు: ,రిజర్వేషన్లను 50 కి పరిమితం చేసి బీసీ కోటాను తగ్గించింది.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం శాస్త్రీయ సర్వే లెక్కల (ఎంపరికల్ డేటా) ప్రకారం బీసీలకు 42 రిజర్వేషన్లు కల్పించడానికి కట్టుబడి ఉంది.తాము 42 రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లును ఆమోదించి కేంద్రానికి పంపినా, కేంద్ర ప్రభుత్వం దానిని ఆమోదించకుండా పెండింగ్‌లో పెట్టింది.ఈ కారణంగానే రిజర్వేషన్ల పెంపు అంశం కోర్టుల్లో నిలిచిపోతోంది.బీసీ రిజర్వేషన్ల బిల్లును



పార్లమెంట్‌లో ఆమోదించడానికి బీజేపీ ఎందుకు అడ్డుపడుతోందని భట్టివిక్రమార్కప్రశ్నించారు.బీజేపీనైజంబయటపడింది.వారిప్పుడుమాయమాటలు చెప్పినా ప్రజలు నమ్మరు" అని ఆయన స్పష్టం చేశారు.తాము బీసీ రిజర్వేషన్ల కోసం ధర్నాలు చేసినప్పుడు ఈ రెండు పార్టీలు ఎక్కడ ఉన్నాయని ఆయన ఎద్దేవా చేశారు.తాజా పరిణామాలు:తెలంగాణ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జారీ చేసిన జీవో 9పై హైకోర్టు స్టే విధించగా, దీనిని సవాల్ చేస్తూ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అయితే, సుప్రీంకోర్టు హైకోర్టు స్టేపై జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది.దీంతో హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల మేరకు పాత రిజర్వేషన్ల ప్రకారమే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది.>>2

# జిఎస్టి 2.0తో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు

**విజయవాడ,అక్టోబర్17:**జిఎస్టి 2.0 సంస్కరణలతో వస్తు రవాణాలో కీలక పాత్ర పోషించే వాహనాల కొనుగోలు,మెయింటెన్స్ కాస్టు తగ్గడంతో సరుకుల రవాణా ఖర్చులు తగ్గి నిత్యావసర సరుకుల ధరలు ప్రజలకు అందుబాటులోకి వస్తాయని కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తెలిపారు.బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలోని కెవిఆర్ కళ్యాణ మండపంలో రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిఎస్టి అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని వినియోగ వస్తువుల ధరలు పెరగడం తగ్గడంలో రవాణా రంగ పాత్ర గురించి ఆమె గణాంకాలతో సహా వివరించారు.జిఎస్టి 2.0 సంస్కరణలు లాజిస్టిక్ రంగానికి వరం లాంటివన్నారు.జిఎస్టి 2.0 సంస్కరణలతో ట్రాక్టర్లు తగ్గడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.రెండవ ట్రాక్టర్ కొనేందుకు ఆసక్తి చూపుతున్నారని స్పష్టం చేశారు.ట్రాన్స్ పోర్టు వాహనాల ఇన్సూరెన్స్ పై గతంలో ఉన్న 18 శాతం జిఎస్టిని 05 శాతానికి తగ్గించడం శుభపరిణామమని అన్నారు.ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీకి,ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ >>2




## పండుగ సీజన్ లోప్రత్యేక రైళ్లు



**గుంతకల్లురైల్వే,అక్టోబర్17:**ప్రస్తుత పండుగల సమయంలో ప్రయాణీకుల రద్దీని దృష్టిలో రైల్వేశాఖ పండుగ ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వేవర్గాలుతెలిపాయి.తిరుపతి నుంచి సికింద్రాబాద్ వెళ్ళే నెంబర్ 07497 ప్రత్యేక ఎక్స్ ప్రెస్ ఈనెల 17న తిరుపతి నుంచి బయలుదేరుతుంది.మార్గమధ్యంలో ఈ రైలు రేణిగుంట,గూడూరు,నెల్లూరు,ఒంగోలు,చీరాల, బాపట్ల,తెనాలి,గుంటూరు,సత్తెనపల్లి,నడికూడి, మిర్యాలగూడ,నల్గొండ స్టేషన్ల లో నిలుస్తుంది. అలాగే సికింద్రాబాద్ నుంచి తిరుపతి వెళ్ళే నెంబర్ 07498 ప్రత్యేక ఎక్స్ ప్రెస్ రైలు ఈనెల 18న శనివారం సికింద్రాబాద్ నుంచి బయలు దేరుతుంది. మార్గమధ్యంలో ఈ రైలు బేగంపేట,లింగంపల్లి,వికారాబాద్,తాండూరు,సేడం, సూలేహళ్ళి,యాద్గార్,క్రిష్ణా, రాయచూరు, మంత్రాలయం,ఆదోని,గుంతకల్లు,గుత్తి,ఎర్రగుంట్ల,కడప, రాజంపేట,రేణిగుంట స్టేషన్లలో నిలువనుంది.ధర్మవరం నుంచి షోలాపూర్ వెళ్ళే నెంబర్ 01438 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈనెల 18న శనివారం ధర్మవరం నుంచి బయలుదేరుతుంది.ప్రయాణికుల సంఖ్య పెరుగుతుండటంతో రైల్వేశాఖ పండుగ స్పెషల్ రైళ్లను >>2

## సోషల్ మీడియా కంటెంట్ క్రియేటర్లకు పోలీసులు వార్నింగ్

**హైదరాబాద్,అక్టోబర్17:** సోషల్ మీడియా ప్రపంచం విస్తృతమవుతున్న కొద్దీ, కంటెంట్ సృష్టికర్తల సంఖ్యకూడా గణనీయంగాపెరుగుతోంది.అయితే, కొంతమంది సృష్టికర్తలు వ్యూస్,లైక్స్‌కోసం పరిగెడుతూ నైతిక విలువలను మరిచిపోతున్నారు.ఈ నేపథ్యంలో,తెలంగాణ పోలీసుశాఖ సోషల్ మీడియాలో అనుచితమైన కంటెంట్‌ను సృష్టించే వారికి తీవ్రహెచ్చరిక జారీచేసింది.ముఖ్యంగా, చిన్నారులను ఉపయోగించి అసభ్యకరమైన లేదా అనుచితమైన వీడియోలురూపొందించడం,వాటిని పబ్లిక్‌డొమైన్‌లో అప్‌లోడ్‌చేయడం వంటి చర్యలు నేరమని పోలీసులు స్పష్టంగాప్రకటించారు.ఇటువంటి చర్యలు బాలల భవిష్యత్తును,మానసిక ఆరోగ్యాన్ని తీవ్రంగాదెబ్బ తీయడమే కాకుండా, క్షమార్హం కాని చట్టపరమైన నేరమని హైదరాబాద్ సీపీ సజ్జనార్ స్పష్టం చేశారు.చిన్నారులను ఉపయోగించి కంటెంట్‌ను రూపొందించేవారు, తమస్వార్థ ప్రయోజనాలకోసం వారి భవిష్యత్తును పణంగా పెడుతున్నారని సజ్జనార్ ట్వీట్‌చేశారు. ఇటువంటి వీడియోలు సమాజానికి ఎటువంటి సానుకూల సందేశాన్ని ఇవ్వకపోగా,పిల్లలను,యువతను పెడదోవపట్టించే ప్రమాదం ఉందన్నారు. ఈ చర్యలు కేవలం బాలల హక్కుల ఉల్లంఘన మాత్రమే కాదని.బాలలపై లైంగిక నేరాల నివారణ చట్టం,2012,జువెనైల్ జస్టిస్ (కేర్ అండ్ ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్) చట్టం,2015 వంటి బాలల సంరక్షణ చట్టాలను ఇటువంటి కంటెంట్ ఉల్లంఘిస్తుందన్నారు.మైనర్లతో ఈ తరహా అనుచిత కంటెంట్‌ను చేయించటం స్పష్టంగా చైల్డ్ ఎక్స్ప్లాయిటేషన్ కిందకు వస్తుందన్నారు.>>2



# భారీగా పెరిగిన బంగారం, తగ్గిన వెండి ధరలు!



**న్యూఢిల్లీ,అక్టోబర్ 17:**ధన త్రయోదశికి ముందే బంగారం ధరలు అతి శిఖరానికి చేరుతున్నాయి. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో ఈ రోజు 24 క్యారెట్లు బంగారం ధర రూ.3,330 పెరగి రూ.1,32,770కి చేరింది.ఇది కొనుగోలుదారులను ఆశ్చర్యానికి గురిచేసింది, ఎందుకంటే చివరి ఏడు రోజుల్లో బంగారం ధర.9,060 పెరిగి భారీ లాభం/నష్ట పరిస్థితిని సృష్టించింది.విశ్లేషకులు దీన్ని అంతర్జాతీయ మార్కెట్ పరిణామాలు,డిమాండ్ సప్లై మార్పులు,ధన త్రయోదశ పండుగల సీజన్‌లో వేగంగా పెరుగుతున్న వ్యాపారాల ఫలితంగా చూడవచ్చు.ఇక 22 క్యారెట్లు బంగారం ధర కూడా రూ.3,050 పెరగడంతో రూ.1,21,700 కి చేరింది.కొద్దిగా తగ్గిన 22 క్యారెట్లు బంగారం ధర కూడా భవిష్యత్తులో పండుగల సీజన్ కోసం మరింత డిమాండ్ పెరుగుతుందని సూచిస్తుంది.ఇలాగే వెండి ధరలో మాత్రం తేడా కనిపించింది; కేజీ వెండి ధర రూ.3,000 తగ్గి 2,03,000 గా ఉంది. అంతర్జాతీయ వెండి మార్కెట్ ధరల ప్రభావం,లోకల్ డిమాండ్ తగ్గుదల కారణంగా ఈ తగ్గుదల జరిగిందని బులియన్ ఎక్స్‌పర్ట్స్ అంచనా వేస్తున్నారు.రాష్ట్రస్థాయిలో కూడా ఈ ధరలు అనుసరిస్తున్నాయి.రెండు తెలుగు రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్,తెలంగాణ బంగారం మరియు వెండి ధరలు హైదరాబాద్ మార్కెట్ ధరలకు సమానంగా ఉన్నాయి.పండుగల సందర్భంగా బంగారం కొనుగోలు చేసే వారి కోసం ఈ మార్పులు ప్రత్యేకంగా గమనార్హం. నిపుణుల సూచన ప్రకారం,బంగారం కొనుగోలు చేస్తే ధరలు మరింత పెరుగుతుండవచ్చునని,దీన్ని అంచనా వేసుకుని మాత్రమే పెట్టుబడులు చేయాలని వారంతా హెచ్చరిస్తున్నారు.భారతదేశంలో బంగారం ధరలను ప్రభావితం చేసే అంశాలు:అంతర్జాతీయ మార్కెట్ ధరలు ,దిగుమతి సుంకాలు మరియు పన్నులు, మారకపు విలువల మార్పులు ఈ అంశాలు కలిసి దేశవ్యాప్తంగా రోజువారీ బంగారం ధరలను నిర్ణయిస్తాయి. భారతదేశంలో బంగారం కేవలం ఆభరణం కాదు, ఇది సాంస్కృతిక, ఆర్థిక సంప్రదాయానికి చిహ్నం. వివాహాలు, పండుగలు, పెట్టుబడుల్లో బంగారం ప్రధాన పాత్ర పోషిస్తుంది.



## కొండగట్టు అంజన్న ఆలయంలో విద్యుదాఘాతంతో భక్తురాలు మృతి

**మల్యాల,(జగిత్యాలజిల్లా),అక్టోబర్17:**రాష్ట్రంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రమైన జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయానికి దర్శనానికి వచ్చిన ఓభక్తురాలి ప్రాణాలు గాల్లో కలిసిపోయాయి,గురువారం జరిగిన ఈఘటన కలకలంరేపింది.నిరక్ష్యమ్లేనని అధికారుల నిరక్ష ఈ ఘటనకు కారణమని మృతురాలి కుటుంబీకులు మల్యాల పోలీసులకు ఫిర్యాదు చేశారు.గోదావరిఖనికి చెందిన వెనగంటి సత్యనారాయణ(54) తనతల్లి రాజేశ్వరి(84),భార్య సరిత కుటుంబ సభ్యులతో కలిసి బుధవారం వేములవాడలో దర్శనం చేసుకుని గురువారం ఉదయం 6:30కు కొండగట్టు అంజన్న ఆలయానికిచేరుకున్నారు.7 గంటల ప్రాంతంలో రాజేశ్వరి,కోడలు సరిత కలిసి కొండపైన కోనేరు పక్కనే ఉన్న టాయిలెట్స్ కు దగ్గరికి వెళ్లారు.మరుగుదొడ్ల గోడకు అనుకొని ఉన్న ఇనుపజాలిని >>2

# సీపీఎం మద్దతు కోరిన మహేశ్ కుమార్ గౌడ్




**హైదరాబాద్,అక్టోబర్17:**జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికల వేడి పెరుగుతున్న నేపథ్యంలో,రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతుండగా,అధికార కాంగ్రెస్ పార్టీ మిత్రపక్షాల మద్దతు కూడగట్టే ప్రయత్నాలను ముమ్మరం చేసింది.ఇందులో భాగంగా,టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ శుక్రవారం హైదరాబాద్‌లోని సీపీఎం రాష్ట్ర కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీతో సమావేశమయ్యారు.కాంగ్రెస్ విజ్ఞప్తి ఈ భేటీలో మహేశ్ కుమార్ గౌడ్ రెండు ప్రధాన అంశాలపై సీపీఎంను కోరారు. మొదటిది,జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థి నవీన్‌కుమార్ యాదవ్‌కు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.రెండవది, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం ప్రభుత్వం చేస్తున్న పోరాటంలో కాంగ్రెస్‌తో కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు.సీపీఎం నిర్ణయం,అఖిలపక్ష సమావేశం డిమాండ్ టీపీసీసీ చీఫ్ ప్రతిపాదనపై జాన్ వెస్లీ స్పందిస్తూ,ఈ విషయంపై ఇప్పటికే తమ పార్టీ నగర కమిటీతో చర్చిస్తున్నట్లు తెలిపారు.మద్దతుపై తుది నిర్ణయాన్ని ఈ నెల 20వ తేదీన జరిగే >>2

## కవుల కామధేనువు ఎక్స్ రే కొల్లూరి ఇకలేరు

**విజయవాడ,అక్టోబర్17:** కవుల కామధేనువు, తెలుగునాట మిని కవిత ఉద్యమ రథసారధుల్లో ఒకరు ఎక్స్ రే" కొల్లూరి(72) ఇక లేరు.ఆయన విజయవాడలో ఓ కార్పోరేట్ ఆస్పత్రిలో హృద్రోగ సమస్యతలెత్తడంతో అక్షరఐక్యమయ్యారు.తెలుగునాట యువతరం కవుల నుంచి లబ్ధప్రతిష్టుల వరకు కొల్లూరి అంటే అందునా ఎక్స్రే"కొల్లూరి అంటే తెలియని వారు లేరు.ఆయనది వ్యవస్థపై ధిక్కాస్వరం,వ్యవస్థలో లోలోతుల నిగ్గుదిశలో "ఎక్స్ రే"పత్రికను స్థాపించి కేవలం అర్ధరూపాయికే అందించిన కవుల వేదిక అతను.ఆయన ఎక్స్రే పత్రిక ద్వారా సాహిత్య సేవ చేయడంతో పాటు ఎందరో ప్రతిభావంతులైన కవులకు,విమర్శలకు ఏటాఅవార్డులు ఇచ్చి సత్కరించారు.చలన చిత్రం తోను ప్రవేశంఉన్న కొల్లూరు మెగాస్టార్ చిరంజీవి పేరు టైటిల్గాగా ప్రతికకు సంపాదకత్వం >>2



# 78 యంగ్ ఇండియా గురుకులాలు ఆమోదం తెలిపిన కేబినెట్

**హైదరాబాద్,అక్టోబర్17:**తెలంగాణ రాష్ట్రప్రభుత్వం విద్యరంగంలోచరిత్రాత్మక మార్పులకు సిద్ధమవుతోంది.రాష్ట్రంలోని ప్రతి విద్యార్థికి నాణ్యమైన,సమాన అవకాశాలున్న విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం విస్తృత సంస్కరణలు చేపడుతోంది.ముఖ్యంగా పల్లె,పట్టణ తేడా లేకుండా ప్రతి నియోజకవర్గంలో విద్య నాణ్యతను పెంచే దిశగా అడుగులు వేస్తోంది.ఈ క్రమంలో యంగ్ ఇండియా గురుకులాలు"అనే కొత్త ప్రాజెక్ట్‌ను అమలు చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది.తాజాగా జరిగిన మంత్రివర్గ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కేబినెట్ ఈ ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. రాష్ట్రవ్యాప్తంగా ఒక్కో నియోజకవర్గానికి ఒకటి చొప్పున మొత్తం 78 యంగ్ ఇండియా గురుకులాలు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు.ఒక్కో గురుకుల కాంప్లెక్స్ నిర్మాణానికి రూ.200 కోట్లు చొప్పున, మొత్తం రూ.15,600 కోట్లు ఖర్చు చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.ఈ గురుకులాలు ఆధునిక సాంకేతిక వసతులతో,ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో రూపొందించబడతాయి.సమగ్రంగా అభివృద్ధి చెందేలా ప్రభుత్వం ప్రణాళికలు విద్యార్థులు విద్యతో పాటు నైపుణ్యాభివృద్ధి, వ్యక్తిత్వ వికాసం,క్రీడలు,కళలు,సాంకేతిక పరిజ్ఞానం వంటి అంశాల్లో సమగ్రంగా అభివృద్ధి చెందేలా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.ఆర్థికశాఖఇప్పటికే యంగ్ ఇండియా గురకుల కాంప్లెక్స్ నిర్మాణాలకు అవసరమైన పరిపాలనాపరమైన అనుమతులు మంజూరు చేసింది. విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి ఈ ప్రతిపాదనలను డిప్యూటీ సీఎం ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సమర్పించారు.గురువారం నాటి కేబినెట్ భేటీలో దీన్ని ఆమోదించారు.




## జూబ్లీహిల్స్ ఫామ్‌హౌస్ రైడ్స్



**హైదరాబాద్,అక్టోబర్17:**హైదరాబాద్‌మహానగరంలోని జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి ఉప ఎన్నిక జరగుతున్న నేపథ్యంలో,ఫామ్‌హౌస్‌లలో అసంఖ్యాక పార్టీలు కొనసాగుతున్నాయి.పోలీస్ ఆంక్షలు,హెచ్చరికలు ఉన్నాకూడా పార్టీ ప్రియులు నియంత్రణకు వస్తారా అనే ప్రశ్న నిలుస్తోంది. ఇటీవల శివార్లలోని ఫామ్‌హౌస్‌లో లిక్కర్ పార్టీని పోలీసులు భగ్నం చేశారు,దీనిలో 25 మంది పురుషులు,8మంది మహిళలను అరెస్ట్ చేశారు. పోలీస్ చర్యలు మరియు స్వాధీనాలు రంగారెడ్డి జిల్లా,మంచాల పోలీస్‌స్టేషన్ పరిధిలోని లింగంపల్లిలో పక్కా సమాచారంతో ఫామ్‌హౌస్‌పై రైడ్ నిర్వహించగా, 2.4లక్షలరూపాయలనగదు,11వాహనాలు,15మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.అరెస్టు చేయబడిన వ్యక్తుల్లో పలువురు రాజకీయ ప్రముఖులు ఉన్నట్లు వెల్లడయింది.అరెస్టులోని 8 మంది మహిళలను మహారాష్ట్రకు చెందినవారిగా గుర్తించారు.శివార్ల ఫామ్‌హౌస్‌ల పరిస్థితి హైదరాబాద్ శివార్ల ఫామ్‌హౌస్‌లు అనుమతి లేకుండా రేవ్ పార్టీలు,లిక్కర్ పార్టీలు, అశ్లీల కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్టు పోలీసులు గుర్తించారు.మహేశ్వరంలోని రిసార్ట్లో రాత్రిపూట జరిగిన ఈ కార్యక్రమాలను కూడా అధికారులు భగ్నంచేశారు.అధికారులు రిసార్టునిర్వాహకులకు, ఇలాంటి పార్టీలకు అడ్డంపడాలని,రిస్క్‌లో పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

## పండుగ సీజన్ లోప్రత్యేక రైళ్లు

>> ప్రవేశపెట్టింది. ఈరైలు మార్గమధ్యంలో కదిరి, మొలకలచెరువు, మదనపల్లె, పీలేరు, పాకాల, తిరుపతి, రేణిగుంట, రాజంపేట, కడప, ఎర్రగుంట్ల, తాడిపత్రి, గుత్తి, గుంతకల్లు, ఆదోని, మంత్రాలయం, రాయచూరు, క్రిష్ణా, యాద్గార్, వాడి స్టేషన్లలతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాలలోని ముఖ్యమైన స్టేషన్లలో నిలుస్తుంది. అలాగే దర్భాంగ నుంచి యశ్వంతపూర్ వెళ్ళే నెంబర్ 05541 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈనెల 20 నుంచి నవంబర్ 17 వరకు ప్రతి సోమవారం దర్భాంగ నుంచి బయలుదేరుతుంది. తిరుగు ప్రయాణంలో యశ్వంతపూర్ నుంచి దర్భాంగ వెళ్ళే నెంబర్ 05542 ఎక్స్‌ప్రెస్ ఈనెల 23 నుంచి నవంబర్ 20వరకు ప్రతి గురువారం యశ్వంతపూర్ నుంచి బయలుదేరుతుంది. ఈరైళ్లమార్గమధ్యంలో తెలుగు రాష్ట్రాల్లో రామగుండం, కాజీపేట్, కాచిగూడ, మహబూబ్ నగర్, డోన్, ధర్మవరం, హిందూపురం స్టేషన్లతోపాటు బీహార్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలలోనిముఖ్యమైననిలుస్తాయి.

## విద్యుదాఘాతంతో భక్తురాలు మృతి

>> ముట్టుకోగానే రాజేశ్వరితోపాటు సరితకు కరెంట్ షాక్ తగిలింది. దాంతో రాజేశ్వరి స్పృహతప్పి పడిపోయింది. అయితే సరితకు కొద్దిగా షాక్ రాగానే వారిని గమనించిన కుటుంబీకులు వారిద్దరిని జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడ వైద్యులు పరిశీలించి అప్పటికే రాజేశ్వరి చనిపోయిందని వెల్లడించారు. నిత్యం వేల సంఖ్యలో భక్తులు వచ్చే ఆలయంలో భద్రత కరువైందని, ఇటువంటి దుర్ఘటన జరగడం పట్ల ఆలయ అధికారుల నిరక్ష్యమేనని పలువురు భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం అక్కడ ప్రమాదకరమని బోర్డులు సైతం అమర్చకపోవడం, అన్నిటికి మించి విద్యుత్ లైన్లపై పర్యవేక్షణ పట్ల నిరక్ష్యంగా వ్యవహరించడం పై స్థానికులతోపాటు భక్తులు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాగా కొండగట్టులో తన తల్లి రాజేశ్వరి కరెంటుషాక్‌తో చనిపోవడానికి ఆలయ ఇఒతో పాటు సంబంధిత అధికారుల నిరక్ష్యమే కారణమని మృతురాలి పెద్ద కొడుకు సత్యనారాయణ ఫిర్యాదు చేశాడని ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు.

## కవుల కామధేనువు ఎక్స్ రే కొల్లూరి ఇకలేరు

>> వహించారు. ఎక్రే అవార్డు అంటే జాతీయ స్థాయిలో అదో అత్యంత గౌరవనీయ పురస్కారంగా ఇప్పటికి కవులు భావిస్తారు. లయన్స్ క్లబ్బు ద్వారా సామాజిక సేవలు, వాకర్స్ అసోషియేషన్ ద్వారా ఎన్నో దానాలు, వేసవి వచ్చిందంటే మూడు నెలల నిరంతరాయ మజ్జిగ పంపిణీ, కొల్లూరి తెలుగు సాహిత్యానికి అందించిన కవులు, కళాకారులు. స్వచ్ఛంద సేవకులు లెక్కలేనంత మంది. ఏ అంశంపైనైనా వినేవారికి విసుగు రాకుండా అనర్ఘళంగా మాట్లాడే కొల్లూరి ఏ నాడు పొగడ్తలను, తెగడ్తలను ఒకే విధంగా తీసుకునే వారు. కృష్ణ, నారాయణమూర్తి, రావు బాలసరస్వతి, కృష్ణరాజు చెప్పుకుంటే పోతే ఆయన చేత అవార్డు అందుకోని వారు లేరు.

## సీపీఎం మద్దతు కోరిన మహేశ్ కుమార్ గౌడ్

>> సీపీఎం రాష్ట్ర కమిటీ సమావేశంలో తీసుకుని అధికారికంగా ప్రకటిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఇదే సమావేశంలో బీసీ రిజర్వేషన్ల అంశంపై ప్రభుత్వం వెంటనే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని జాన్ వెస్లీ సూచించారు. ఈ సూచనకు మహేశ్ కుమార్ గౌడ్ సానుకూలంగా స్పందించారు.

## బీసీ రిజర్వేషన్లపై బంద్‌లో అందరూ పాల్గొనాలి

>> అయినప్పటికీ, రాష్ట్రంలో బీసీ సంఘాలు 42రిజర్వేషన్ల కోసంగట్టిగాపట్టుబడుతున్నాయి, ఇందులో భాగంగానే రేపు రాష్ట్రబంద్‌కు పిలుపునిచ్చాయి. ఈబంద్‌కు ప్రధాన కారణం బీజేపీ బిల్లును ఆపడమేనని భట్టి విక్రమార్క ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి కూడా అఖిలపక్షాన్ని దిల్లీకి తీసుకెళ్లడానికి సిద్ధంగా ఉన్నారని, ప్రధాని సమయం ఇవ్వడం లేదని ఆయన తెలిపారు.

## జిఎస్టి 2.0తో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు

>> చైర్పర్సన్ మోర్ల సుప్రజా మురళీ, కమర్షియల్ ట్యాక్స్ అసిస్టెంట్ కమీషనర్ సుజాత, జిల్లా రవాణాశాఖ అధికారి కార్తీక్, బ్రేక్ ఇన్స్పెక్టర్ సంధ్య, బ్రేక్ ఇన్స్పెక్టర్ స్వప్నిల్రెడ్డి, వవ్వేరు బ్యాంకు చైర్మన్ దొడ్ల విజయలక్ష్మి, బుచ్చి రూరల్ బ్యాంకు చైర్మన్ ఏటూరు శివరామకృష్ణారెడ్డి, నగర అధ్యక్షుడు గుత్తా శ్రీనివాసులు, వైస్ చైర్మన్ యరటపల్లి శివకుమార్రెడ్డి, వైస్ చైర్పర్సన్ పఠాన్ నస్రీన్, రూరల్ అధ్యక్షుడు జగదీష్, వింజం రామానాయుడు, తాళ్ళ నరసింహస్వామి, కౌన్సిలర్ తాళ్ళ వైష్ణవి, మైనార్టీ నాయకులు పఠాన్ మహబూబాషా, షబ్బీర్, షేక్, ఫర్వీనా, వల్లూరు రాఘవరెడ్డి, వల్లూరు శ్రీనివాసులు, కౌన్సిలర్ రాచూరు సత్యనారాయణ, రహమత్, జనసేన నాయకులు చప్పిడి శ్రీనివాసులురెడ్డి, మాధవ్, బిజెపి నాయకులు కాసా శ్రీనివాసులు, నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## 101 ఏళ్ల జపాన్ మాజీ ప్రధాని కన్నుమూత



**జపాన్, అక్టోబర్17:** జపాన్ సోషలిస్టు పార్టీ నేత, మాజీ ప్రధాని తొమిచి మురయమ ఇవాళ కన్నుమూశారు. ఆయన వయసు 101 ఏళ్లు. ఓయిటా సిటీలో ఆయన తుదిశ్వాస విడిచారు. 1924 మార్చి 3వ తేదీన ఆయన ఓయిటా జిల్లాలో జన్మించారు. 1938లో ఆయన టోక్యోకు వలస వెళ్లారు. ఆ తర్వాత సైనిక దళాల్లో చేరారు. రెండో ప్రపంచ యుద్ధంలో కుమమోటో వద్ద విధులు నిర్వర్తించారు. 1972లో ఆయన తొలిసారి దిగువ సభకు ఎన్నికయ్యారు. జపాన్ సోషలిస్టు పార్టీకి ఆయన 1993లో చైర్మన్ అయ్యారు. 1994, జూన్ 29వ తేదీన జపాన్ 81వ ప్రధానిగా తొమిచి మురయమ మురియమ బాధ్యతలు స్వీకరించారు. రెండో ప్రపంచ యుద్ధానికి 50 ఏళ్లు ముగిసిన సందర్భంగా 1995లో జరిగిన కార్యక్రమంలో యురయమ ఓ ప్రకటన చేశారు. తప్పుడు జాతీయ విధానం వల్ల జపాన్ యుద్ధ కాంక్షను ప్రదర్శించినట్లు చెప్పారు. దీంతో జపాన్ ప్రజలు తీవ్ర సంక్షోభంలోకి వెళ్లినట్లు చెప్పారు. తమ వల్ల అనేక దేశాల ప్రజలు, ముఖ్యంగా ఆసియా దేశాల్లో డ్యామేజ్ ఎక్కువగా జరిగిందన్నారు. 2000 సంవత్సరంలో ఆయన రాజకీయాల నుంచి రిటైర్మెంట్ తీసుకున్నారు.

## స్కాలర్‌షిప్ దరఖాస్తుకు ఆఖరి ఘడియ




**హైదరాబాద్, అక్టోబర్17:** దేశవ్యాప్తంగా ఉన్న ఆర్థికంగా వెనుకబడిన, ప్రతిభావంతులైన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం అందించే నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ స్కీమ్ దరఖాస్తుకు రేపే(అక్టోబర్18) చివరితేదీ. ప్రస్తుతం 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు రేపటిలోగా ఆన్‌లైన్‌లో పరీక్ష ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. ఈస్కీమ్ ద్వారా ఎంపికైన విద్యార్థులకు 9వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ఏటారూ. 12వేల స్కాలర్‌షిప్ అందజేస్తారు. దరఖాస్తుప్రక్రియ, పరీక్ష వివరాలు ఈ స్కాలర్‌షిప్‌కు అర్హత పొందాలంటే విద్యార్థులు రెండు దశల్లో జరిగే రాత పరీక్షలో ఉత్తీర్ణత సాధించాలి. పరీక్షకు సంబంధించిన పూర్తి నోటిఫికేషన్, దరఖాస్తు విధానం మరియు ఇతర వివరాలు అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి. అభ్యర్థులు అక్టోబర్ 22వ తేదీలోగా ఆన్‌లైన్‌లో అప్లై చేసిన ఫామ్‌ను సంబంధిత పాఠశాల హెచ్ఎంల ద్వారాజిల్లా విద్యాశాఖాధికారులకు పంపించాల్సి ఉంటుంది. అర్హతలు, ప్రయోజనాలు ఈ స్కీమ్‌కు దరఖాస్తు చేసుకోవడానికి విద్యార్థులు 7వ తరగతిలో కనీసం55శాతంమార్కులు(ఎస్సీ, ఎస్టీలకు50శాతం) సాధించిఉండాలి. అలాగే, కుటుంబ వార్షికాదాయం రూ. 3.5 లక్షలకు మించకూడదు. ప్రయోజనం ఈ పథకం కింద ఎంపికైన విద్యార్థులకు 9వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు (నాలుగు సంవత్సరాల పాటు) నెలకు రూ. 1000 చొప్పున ఏటా రూ. 12 వేల ఉపకార వేతనం లభిస్తుంది. ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలలు, ఎయిడెడ్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు మాత్రమే ఈ స్కీమ్‌కు అర్హులు.

## మరోసారి భేటీకి సిద్ధపడుతున్న ట్రంప్, పుతిన్



**విజయవాడ, అక్టోబర్16:** రష్యా ఉక్రెయిన్ మధ్య కొనసాగుతున్న యుద్ధానికి ముగింపు పలికే దిశగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో కీలక అడుగు వేశారు. గతంలో అలస్కాలో జరిగిన భేటీలో శాంతి ఒప్పందం కుదరలేదు. ఈ క్రమంలో నిలిచిపోయిన ఉక్రెయిన్ రష్యా మధ్య శాంతి చర్చలను ట్రంప్ మరోసారి పునఃప్రారంభించాలని నిర్ణయించారు. ఈ మేరకు గురువారం(అమెరికా కాలమానం ప్రకారం) రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు ట్రంప్ కాల్ చేశారు. ఉక్రెయిన్ రష్యా యుద్ధం ముగింపుపై చర్చించారు. ఈ వివరాలను తన సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్‌లో ట్రంప్ పంచుకున్నారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో శుక్రవారం భేటీ కానున్నారు. యుద్ధం ముగింపుపై చర్చలు రష్యాఉక్రెయిన్ మధ్య శాంతి చర్చల కోసం తాను పుతిన్ హంగేరీ రాజధాని బుడాపెస్ట్‌లో కలుసుకోవాలని నిర్ణయించుకున్నామని ట్రంప్ వివరించారు. ఈ భేటీలోయుద్ధ ముగింపుపై చర్చిస్తామన్నారు. ఈ సందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ పుతిన్‌తో ఫోన్ సంభాషణ చాలా ఫలప్రదంగా జరిగినట్లు పేర్కొన్నారు. ఈ చర్చల ఫలితంగా త్వరలోనే శాంతి ఒప్పందం కుదిరే అవకాశం ఉందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే గాజా శాంతి ఒప్పందంపై పుతిన అభినందనలు తెలిపారని ట్రంప్ వెల్లడించారు. మధ్యప్రాచ్య శాంతి ఒప్పందం రష్యా ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు చర్చలకూ సానుకూలంగా పనిచేస్తుందని అభిప్రాయపడ్డారు. నేను పుతిన్‌తో టెలిఫోన్‌లో మాట్లాడాను. మా సంభాషణ చాలా ఫలప్రదంగా జరిగింది. శతాబ్దాలుగా కలలుగన్న మధ్యప్రాచ్య శాంతి ఇప్పుడు సాధ్యమైందని పుతిన్ అన్నారు. వచ్చేవారం ఇరుదేశాల సలహాదారుల సమావేశం ట్రంప్ పుతిన్ భేటీ కావడానికి ముందు రష్యా, అమెరికాకు చెందిన ఉన్నతస్థాయి అధికారులు సమావేశం అవుతారని ట్రంప్ పేర్కొన్నారు. ఈ సమావేశం వచ్చేవారం ఉంటుందని చెప్పారు. "అమెరికా తరఫున ఈ చర్చలను విదేశాంగ మంత్రి మార్కో రూబియో నేతృత్వం వహిస్తారు. సమావేశ స్థలం త్వరలో నిర్ణయిస్తాం అని ట్రంప్ వివరించారు. అలాగే, శుక్రవారం ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో వైట్ హౌస్‌లో ట్రంప్ భేటీ కానున్నారు. ఈ సందర్భంగా పుతిన్‌తో జరిగిన ఫోన్ సంభాషణ వివరాలను తాను జెలెన్‌స్కీతో పంచుకోనున్నట్లు ఆయన వెల్లడించారు. అలాగే, రష్య అమెరికా వాణిజ్య సంబంధాలపై పుతిన్‌తో ట్రంప్ చర్చించారు. పుతిన్‌కు ట్రంప్ హెచ్చరి! ఇటీవల జెలెన్‌స్కీతో ట్రంప్ మాట్లాడుతూ పుతిన్‌కు చివరి హెచ్చరిక ఇస్తానని పేర్కొన్నారు. పుతిన్ నిజంగా శాంతి చర్చలపై సీరియస్‌గా లేనట్లయితే, అమెరికా టొమాహాక్ దీర్ఘశ్రేణి క్షిపణులను ఉక్రెయిన్‌కు ఇస్తుంద్ధి అని జెలెన్‌స్కీకి హామీ ఇచ్చారు. ఈ విషయాన్ని ట్రంప్ ఇటీవల ఎయిర్ ఫోర్స్ వన్ విమానంలో జర్నలిస్టులతో మాట్లాడిన సందర్భంలో వెల్లడించారు.

## సైబర్ మోసం కేసులో రంజీ ప్లేయర్ కొడుకు అరెస్ట్



**బెంగళూరు, అక్టోబర్16:** గుజరాత్‌కు చెందిన తుషార్ బాలచంద్ర అరోథే బరోడా క్రికెట్ జట్టులో రంజీ క్రికెట్‌ల్లో సుదీర్ఘ ప్రాతినిధ్యం వహించిన ప్రతిష్ఠాత్మక క్రికెటర్. బరోడా జట్టుకు సంబంధించిన 100 మ్యాచ్ లకు అతడు ప్రతినిధ్యం వహించి, తన క్రీడా నైపుణ్యంతో, అనుభవంతో జట్టుకు ఎంతో మద్దతు అందించాడు. తల్లి ప్రభుత్వ ఉపాధ్యాయురాలు కావడం వలన, చిన్నప్పటి నుండే శిక్షణ, విలువల లో పెరిగాడు. అతడి కొడుకు రిషికి (30) కూడా చిన్నప్పటి నుంచి క్రికెట్‌లో మెలకువలు నేర్పాడు. దీంతో రిషి బరోడా తరఫున రంజీ, విజయ్ హజారే ట్రోఫీ లిస్ట్‌లో కూడా అరంగేట్రం చేశాడు. రిషిని టీమిండియా లో చూడాలనేది తల్లిదండ్రుల కోరిక. రిషి కూడా క్రికెట్ ఆడుతుండటంతో. కుమారుడు తమ ఆశలను నెరవేరుస్తాడని అనుకున్నారు. అక్కడే రిషి మెదడులో పురుగు మెదిలింది. డబ్బు రుచికి అలవాడు పడిన రిషి.. అడ్డదారిలో డబ్బు సంపాదించడంపై దృష్టి పెట్టాడు. అందుకోసం ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ ఆడాడు. తర్వాత గోవాకు మకాం మార్చి. బెట్టింగ్‌లు, క్యాసినో నిర్వహించి డబ్బులు సంపాదించడం మొదలుపెట్టాడు. ఈ క్రమంలో గోవాలోని సైబర్ నేరస్థులతో పరిచయం పెంచుకున్నాడు. బీటెక్ చదివిన రిషికి సాంకేతికతపై కూడా పట్టువారిచ్చే ఇది కమిషన్‌కు ఆశపడి. సైబర్ నేరగాళ్లు కొట్టేసిన డబ్బును వారి ఖాతాల్లోకి మళ్లించడానికి సహాయం చేసేవాడు. బీటెక్ చదివిన రిషికి సాంకేతికతపై కూడా పట్టు ఉండడంతో అడ్డూ అదుపూ లేకుండా పోయింది. పోలీసులకు చిక్కకుండా సైబర్ నేరస్థులకు సహాయం చేసేందుకు మార్గాలు అన్వేశించాడు. అందులో భాగంగా కొట్టేసిన డబ్బు జమ చేసేందుకు అద్దె (మ్యూల్) అకౌంట్లను సమకూర్చటం మొదలుపెట్టాడు. వారితో ఎలాంటి సంబంధాలు లేకుండా జాగ్రత్త పడ్డాడు. అందుకోసం ఫారిన్ ఫోన్ నంబర్లతో వాట్సప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ గ్రూపులు స్టార్ట్ చేసి. లింకులు పంపి అమాయకులను మోసం చేయడం ప్రారంభించాడు. ఇలా చేయొద్దని రిషిని తల్లిదండ్రులు చాలా సార్లు వారించినా బ్యాంకు అకౌంట్లలోకి వచ్చిన డబ్బును. బిట్‌కాయిన్, క్రిప్టో కరెన్సీ రూపంలో మార్చి విదేశాలకు మళ్లించేవాడు. ఇలా రూ. కోటి డబ్బును విదేశాలకు మళ్లించినందుకు. అతడికి రూ. 10 లక్షల కమిషన్ వచ్చేది. ఇలా చేయొద్దని రిషిని తల్లిదండ్రులు చాలా సార్లు వారించినా. వారి మాట వినలేదు. చివరకు హైదరాబాద్‌కు చెందిన ఓ వ్యక్తి. నకిలీ కంపెనీల్లో పెట్టుబడి పెట్టి మోసయానని సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు. బాధితుడు సైబర్ నేరస్థులకు పంపించిన డబ్బు.. వడోదరాలోని ఓ అకౌంట్‌కు వెళ్లినట్లు. అది ఇనాందార్ వినాయక రాజేందర్‌ను (25) అనే వ్యక్తి పేరుపై ఉన్నట్లు గుర్తించారు. అనంతరం అతడిని ప్రశ్నించటంతో. తాను రిషికి నగదు ఇచ్చినట్టు తెలిపాడు. అనంతరం రిషి ఇంటి వద్ద రెండు రోజులు మాటు వేసిన పోలీసులు. చివరకు అతడిని అరెస్టు చేశారు. ఈ క్రమంలో అతడి తల్లి కన్నీరు పెట్టడం అందరినీ కదిలించింది. గతంలో కూడా రిషిని గోవాలో పోలీసుల అరెస్ట్ చేశారు. అయిన అతడిలో మార్పు రాలేదు.

## మోదీ ట్రంప్ కి ఎందుకు బయపడుతాడు అమెరికన్ సింగర్



**న్యూఢిల్లీ, అక్టోబర్15:** భారత ప్రధాని నరేంద్ర మోదీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై అమెరికాకు చెందిన ప్రముఖ గాయని, నటి మేరీ మిల్బెన్ తీవ్రంగా స్పందించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు మోదీ భయపడుతున్నారన్న రాహుల్ ఆరోపణలను ఆమె తోసిపుచ్చారు. ప్రధాని మోదీ దేశ ప్రయోజనాల కోసం వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారని, ఆయనది భయం కాదని మిల్బెన్ స్పష్టం చేశారు. ఈ మేరకు శుక్రవారం "ఎక్స్" వేదికగా రాహుల్ గాంధీని ఉద్దేశిస్తూ ఆమె ఒక ఘాటు పోస్ట్ పెట్టారు. మోదీ నాయకత్వంపై మిల్బెన్ ప్రశంసలు మేరీ మిల్బెన్ తనపోస్ట్‌లో, రాహుల్‌గాంధీ, మీరుతప్పుగామాట్లాడుతున్నారు. ప్రధాని మోదీకిట్రంప్ అంటే భయంలేదు. ఆయనకుదీర్ఘకాలికప్రణాళికలు, వ్యూహాత్మక దౌత్యనీతిపై పూర్తి అవగాహన ఉంది" అని పేర్కొన్నారు. ఒక దేశాధినేతగా ట్రంప్ ఎలాగైతే అమెరికా ప్రయోజనాలకు పెద్దపీట వేస్తారో, మోదీ కూడా భారత్ ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తారని, దానిని తాను అభినందిస్తున్నానని తెలిపారు. అంతేకాకుండా, ఈ తరహా నాయకత్వం మీకు అర్థమవుతుందని నేను అనుకోవడం లేదు. ఎందుకంటే భారత ప్రధానిఅయ్యే పటిమ మీకులేదు"అనిఆమెఘాటుగావిమర్శించారు. వివాదానికి కారణమైన ట్రంప్ వ్యాఖ్యలురష్యా నుంచి భారత్ చమురు కొనుగోళ్లను ఆపేస్తుందని ట్రంప్ చేసిన ఒక ప్రకటనపై రాహుల్ గాంధీ స్పందించారు. "ప్రధాని మోదీకి ట్రంప్ అంటే భయం" అంటూ "ఎక్స్"లో పోస్ట్ చేశారు. అయితే, గురువారం విలేకరులతో మాట్లాడిన డొనాల్డ్ ట్రంప్, ప్రధాని మోదీని గొప్ప వ్యక్తిగా అభివర్ణించారు. రష్యా నుంచి చమురు కొనబోమని భారత్ తనకు హామీ ఇచ్చిందని, ఈ ప్రక్రియ పూర్తి కావడానికి కొంత సమయం పడుతుందని ఆయన వ్యాఖ్యానించారు. ట్రంప్ చేసిన ఈ ప్రకటన ఆధారంగానే రాహుల్ గాంధీ విమర్శలు చేశారు. కాగా, సెప్టెంబర్ నెలలో కూడా భారత్ తన ముడి చమురు దిగుమతుల్లో 34 శాతం రష్యా నుంచే సేకరించినట్లు నివేదికలు చెబుతున్నాయి. మిల్బెన్ నేపథ్యం మేరీ మిల్బెన్ 2023 జూన్‌లో ప్రధాని మోదీ అమెరికా పర్యటనకు వెళ్లినప్పుడు ఆయనను తొలిసారి కలిశారు. వాషింగ్టన్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో భారత జాతీయ గీతాన్ని ఆలపించిన తర్వాత, మోదీ పాదాలకు నమస్కరించి ఆశీర్వాదం తీసుకోవడం అప్పట్లో అంతర్జాతీయంగా చర్చనీయాంశమైంది.

## పండగల వేళ మొదలైన ప్రైవేట్ బస్సుల బాదుడు




**హైదరాబాద్, అక్టోబర్17:** దీపావళి పండుగ సమయం దగ్గరపడటంతో హైదరాబాద్ నుంచి తమ సొంత ఊరులకెళ్తున్న ప్రయాణికులు కొత్త సమస్యను ఎదుర్కొంటున్నారు. ప్రైవేట్ బస్సు ఆపరేటర్లు ఈ పండుగ రద్దీని ఆసరాగా చేసుకుని టికెట్ ధరలను అమాంతంగా పెంచేశారు. సాధారణ రోజుల్లో సుమారుగా రూ. 500 మాత్రమే ఉంటే, ఇప్పుడు ఈ సమయంలో టికెట్ ధరలు రూ. 1000 నుండి రూ. 1500 వరకు పెరిగాయని ప్రయాణికులు వాపోతున్నారు. చాలా మంది ప్రయాణికులు తాము ఊరికి వెళ్లేందుకు ముందుగానే టికెట్లు బుక్ చేసుకున్నప్పటికీ, కొద్దీ మందికి ధరల పెరుగుదల వల్ల జేబు భారంగా మారింది. ముఖ్యంగా విద్యార్థులు, ఉద్యోగస్తులు, మధ్య తరగతి కుటుంబాలపై ఇది ప్రతికూల ప్రభావం చూపుతోంది. టికెట్ ధరలపై ప్రభుత్వ నియంత్రణ కొరవడటంతోనే ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యాలు ఇలా దోపిడీకి పాల్పడుతున్నాయని పలువురు మండిపడుతున్నారు. పెరిగిన ధరలతో పండుగ పూట జేబులకు చిల్లు పడుతోందని ప్రయాణికులు వాపోతున్నారు. ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు ప్రకటించింది. ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలు (టీజీఎస్ఆర్టీసీ, ఏపీఎస్ఆర్టీసీ) ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు ప్రకటించాయి. పండుగ రద్దీని తగ్గించేందుకు ఈ అదనపు సర్వీసులను అందుబాటులోకి తెచ్చినట్లు అధికారులు తెలిపారు. మరోవైపు, దక్షిణ మధ్య రైల్వే కూడా దీపావళి రద్దీని దృష్టిలో పెట్టుకుని కీలక నిర్ణయం తీసుకుంది. అక్టోబర్ 17 నుంచి 23 వరకు మొత్తం 26ప్రత్యేక రైళ్లనునడుపుతున్నట్లు ప్రకటించింది. సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడ, చర్లపల్లి, లింగంపల్లి స్టేషన్ల నుంచి విజయవాడ, తిరుపతి, చెన్నై, భువనేశ్వర్, యశ్వంత్‌పూర్ వంటి ప్రాంతాలకు ఈరైళ్లు అందుబాటులో ఉంటాయి. ఇక విమాన ప్రయాణాల విషయానికొస్తే, గతేడాది దీపావళితో పోలిస్తే ఈసారి టికెట్ బుకింగ్స్ 15 నుంచి 20 శాతం పెరిగాయని ట్రావెల్ ఏజెంట్లు చెబుతున్నారు. వీటిలో దాదాపు 65 నుంచి 70 శాతం వరకు విహార యాత్రల కోసమే కావడం గమనార్హం.

## ఆన్లైన్ షాపింగ్ లవర్లకు..బిగ్ అలెర్ట్




**న్యూఢిల్లీ, అక్టోబర్17:** దీపావళీ సీజన్‌మొదలవడంతో ఆన్లైన్ షాపింగ్ ఉత్సాహం పెరిగింది. అయితే, ఈ ఉత్సవ కాలంలో సైబర్ నేరగాళ్లు చురుకుగా మారుతున్నారని రాచకొండ పోలీసులు హెచ్చరిస్తున్నారు. ప్రత్యేకంగా ఆన్లైన్ షాపింగ్ లవర్స్ తమ వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాల విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పోలీసుల ప్రకారం, నేరగాళ్లు వంటి రిమోట్ యాక్సెస్ యాప్‌లను ఉపయోగించి ప్రజల ఫోన్లలోకి చొరబడి, పర్సనల్ డేటా, ఫొటోలు, బ్యాంకు వివరాలు దోచేస్తున్నారు. కొందరు తెలియకుండానే తిశిరీ ఫైల్స్ లేదా లింకులు క్లిక్ చేయడం వల్ల వారి ఫోన్లకు పూర్తి యాక్సెస్ దొరుకుతుందని తెలిపారు. "అజ్ఞాత లింకులు లేదా అప్లికేషన్ ఫైల్స్‌పై క్లిక్ చేయకండి. వాట్సాప్‌లో ఆటో డౌన్లోడ్ ఆప్షన్‌ను డిసేబుల్ చేయండి. ఫోన్ గ్యాలరీలో పర్సనల్ ఫోటోలు, బ్యాంక్ కార్డ్ వివరాలు స్టోర్ చేయవద్దు, అని పోలీసులు సూచించారు. అలాగే, ఎవరైనా రిమోట్ యాప్ ఇన్‌స్టాల్ చేయమని అడిగితే వెంటనే నిరాకరించాలని, ఆ రకమైన కాల్స్ లేదా మెసేజ్‌లు వచ్చినా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. పోలీసులు హెచ్చరిస్తూ–దీపావళీ ఆఫర్ల పేరిట నేరగాళ్లు ప్రజలను మోసం చేస్తున్నారు. ఒక్క క్లిక్‌తో మీ సమాచారం, మీ డబ్బు వారి చేతుల్లోకి వెళ్లిపోవచ్చు," అన్నారు.

## వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డుల్లోకి తాడిపత్రి మందిరం



**అనంతపురం, అక్టోబర్17:** ఏకశిలా సాయిబాబా విగ్రహంగా పేరు ప్రఖ్యాతలు తాడిపత్రి టౌన్ : అనంతపురం జిల్లాలోని తాడిపత్రి పట్టణం సంజీవనగర్ 5వ రోడ్డులో వెలసిన శ్రీశివసాయి మందిరంలో శ్రీషిరిడి సాయిబాబా విగ్రహం వరల్డ్‌బుక్ఆఫ్‌రికార్డ్స్ లో స్థానం దక్కించుకుంది. రాజస్థాన్లోని జైపూర్ నుండి ప్రత్యేకంగా ఏకశిలతో 9.5అడుగులు ఎత్తు, 7టన్నులు బరువు కలిగి ఉండటం ఈ సాయిబాబా విగ్రహం ప్రత్యేకత. అహ్మదాబాద్ కు చెందిన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌కు చెందిన అధికారి పవన్ సోలంకి తాడిపత్రికి చేరుకుని విగ్రహం ఎలా ఉంది ఏకశిలనా, విగ్రహం ప్రత్యేకత ఏంటో క్షుణ్ణంగా తెలుసుకుని వెళ్లారు. అనంతరం రికార్డులు పరిశీలించి భారతదేశంలోనే ఎక్కడ కూడా ఇలాంటి ఏకశిలా విగ్రహం ఇంత పరిమాణంలో లేదని ధ్రువీకరించారు. అనంతరం గురువారం తాడిపత్రికి చేరుకుని వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సర్టిఫికెట్, మెడల్స్‌ను తాడిపత్రి ఎమ్మెల్యే జె.సి అశ్మిత్రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్రెడ్డి, ఎస్వి రవీంద్రా రెడ్డిలు అందుకున్నారు. తాడిపత్రికి ఆధ్యాత్మికలో అవార్డులు రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తాడిపత్రిని ది టెంపుల్ సిటీ ఆఫ్ రాయలసీమ చేసే ప్రయత్నంలోనే ఇలాంటి అవార్డులు రావడం ఎంతో శుభపరిణామమని మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు.

## ఆర్మీ క్యాంప్ పై ఉల్ఫా అటాక్

**న్యూఢిల్లీ, అక్టోబర్ 17:** అస్సాం రాష్ట్రంలో భద్రతా పరిస్థితులు మళ్లీ భయం సృష్టిస్తున్నాయి. తిన్సుకియా జిల్లాలోని కాకోపతార్ ప్రాంతంలో ఉల్ఫా మిలిటెంట్లు అర్ధరాత్రి సజీవ దాడికి దిగిన సంఘటన కలకలం రేగించింది. వారు స్థానిక ఆర్మీక్యాంప్ పై గ్రెనేడ్లు విసరుతూ, తుపాకీలతో కాల్పులు జరిపారు. ఈ దాడి సుమారు 30 నిమిషాల పాటు కొనసాగింది, ఆ తర్వాత మిలిటెంట్లు ట్రక్‌లో దూకి పారిపోయారు. ఈ ఘర్షణలో ముగ్గురు జవాన్లు గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. సమీప ప్రాంతాల ప్రజల్లో ఈ దాడి భయాన్ని కలిగించింది. ఘటన తర్వాత భద్రతా బలగాలు అప్రమత్తమై, మిలిటెంట్లను పట్టుకోవడానికి సెర్చ్ఆపరేషన్లను అడవుల్లో ప్రారంభించాయి. స్థానిక మౌలిక సదుపాయాలను సరిచూసి భద్రతాఏర్పాట్లు మరింతగా పెంచారు. పోలీసులు, సైన్యంకలిసిగుండావచ్చేరహదారులను, అడవి మార్గాలను పర్యవేక్షిస్తున్నారు. ఈ ఘటనతో దాదాపు అన్ని ప్రభుత్వ, భద్రతా విభాగాల యూనిట్లు అప్రమత్తత కలిగించబడ్డాయి.

వార్త
న్యూస్ యాప్
డౌన్లోడ్ చేసుకోండి




DOWNLOAD

## తిరుమల లడ్డూ ధర పెంపు వార్తలు అవాస్తవం: బీఆర్ నాయుడు



**తిరుమల,అక్టోబర్18:** తిరుమల శ్రీవారి లడ్డూ ధరలు పెంచుతున్నారని సోషల్ మీడియా,కొన్ని వార్తా సంస్థలలో ప్రచారం జరుగుతుండటంపై టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు ఘాటుగా స్పందించారు.లడ్డూ ధరల పెంపుపై వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవమని,ఎటువంటి నిర్ణయం టీటీడీ తీసుకోలేదని స్పష్టం చేశారు. బీఆర్ నాయుడు మాట్లాడుతూ,శ్రీవారి లడ్డూ భక్తుల విశ్వాసానికి ప్రతీక.దాని ధరను పెంచే ఆలోచన టీటీడీ వద్ద లేదు.ఇటువంటి తప్పుడు ప్రచారాలు భక్తుల్లో అపోహలు సృష్టించడమే లక్ష్యంగా చేస్తున్నాయి"అని తెలిపారు.కొన్ని మీడియా సంస్థలు బాధ్యతారహితంగా వ్యవహ రిస్తున్నాయని ఆయన విమర్శించారు. టీటీడీ, రాష్ట్రప్రభుత్వ ప్రతిషను దెబ్బతీయాలనే ఉద్దేశంతోనే కొందరు ఇలాంటి కథనాలను ప్రచారంచేస్తున్నారు.ఇలాంటి అసత్య ప్రచారాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం అని బీఆర్ నాయుడు పేర్కొన్నారు.భక్తులు ఈవదంతులను నమ్మవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.తిరుపతి లడ్డూ ధర భవిష్యత్తులో కూడా యథాతథంగానే ఉంటుంది.శ్రీవారి ప్రసాదం ఎప్పటికీ భక్తులంద రికీ అందుబాటులో ఉండేలా టీటీడీ కట్టుబడి ఉంటుంది" అని ఆయన పునరుద్ఘాటించారు.

## ప్రధాని మోదీపై ఎక్స్‌లో వైఎస్ షర్మిల విమర్శలు



**విజయవాడ,అక్టోబర్17:**ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్‌షర్మిల ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై మళ్లీ మండిపడ్డారు.కర్నూలు పర్యటన సందర్భంగా ప్రజలకు ఏమీ కొత్తదనం చూపించలేదని, ఆయన పర్యటన "దీపావళి టపాసులా తుస్సుమంది"అంటూ ఎక్స్ (పూర్వ ట్విట్టర్) వేదికగా ఎద్దేవా చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం కాకుండా బీహార్ ఎన్నికల ప్రచార ప్రయోజనాల కోసమే కాషాయ వేషం కట్టారని ఆమె వ్యాఖ్యానించారు.శ్రీశైలం మల్లన్న సాక్షిగా చవకబారు రాజకీయాలు చేయడం సిగ్గుచేటు" అంటూ షర్మిల విమర్శించారు.శ్రీశైలం ఆలయ అభివృద్ధి విషయంలో కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ధి చూపలేదని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.మల్లన్న దేవస్థానం కోసం కేంద్రం ఒక్క రూపాయి కేటాయించిందా?రూ.1,657 కోట్లతో సిద్ధంగా ఉన్న మాస్టర్ ప్లాన్ ఎక్కడుంది?" అంటూ నిలదీశారు.ఉజ్జయిని,వారణాసికారిడార్ల అభివృద్ధికి మోదీ చూపుతున్న ఆసక్తి శ్రీశైలం ప్రాజెక్ట్ విషయంలో ఎందుకు కనబడడం లేదని ప్రశ్నించారు.ప్రధాని పర్యటనను అమరావతి రాజధాని అంశాన్ని ప్రస్తావిస్తూ, షర్మిల ప్రధాని వాగ్దానాలను గుర్తు చేశారు.11 ఏళ్ల క్రితం చెప్పిన మాటలనే మళ్లీ పునరావృతం చేస్తున్నారు. రాష్ట్రానికి అరకొర అప్పులు ఇచ్చి అభివృద్ధి మాటలు మాట్లాడటం ఎంతవరకు న్యాయం?అని నిలదీశారు. రాజధానికి లక్ష కోట్ల అప్పులు తెచ్చినా,నిజమైన అభివృద్ధి సాధ్యం కాదని ఆమె స్పష్టం చేశారు.షర్మిల వ్యాఖ్యలతో ఆంధ్రప్రదేశ్ రాజకీయ వర్గాల్లో చర్చ చెలరేగింది. ప్రధాని పర్యటనను కాంగ్రెస్ మరోసారి ప్రచార నాటకం"గా అభివర్ణించింది.

## ఆఫ్ఘన్, పాక్ యుద్ధం వెనుక భారత్ ఉంది: రక్షణ మంత్రి

**పాకిస్థాన్,అక్టోబర్17:** భారత్ తో పాటు ఆఫ్ఘనిస్థాన్‌తో కూడా ఒకేసారి యుద్ధం చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామంటూ పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ సంచలన వ్యాఖ్యలు చేశారు.సరిహద్దుల్లో ఉద్రిక్తతలు పెంచేందుకు భారత్ ప్రయత్నించే అవకాశం ఉందని,తాము ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు వ్యూహాలు సిద్ధం చేశామని ఆయన స్పష్టం చేశారు.ఆఫ్ఘనిస్థాన్‌తో సరిహద్దు వివాదాలు ముదురుతున్న నేపథ్యంలో భారత్‌ను కూడా ఈ వివాదంలోకి లాగుతూ ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.మా వ్యూహాలు మాకున్నాయి.ఓస్థానిక టీవీ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఖవాజా ఆసిఫ్ మాట్లాడుతూ.సరిహద్దుల్లో భారత్ కవ్వింపు చర్యలకు పాల్పడే అవకాశాన్ని కొట్టిపారేయలేమని అన్నారు.రెండు వైపుల నుంచి యుద్ధం వస్తే ఎలా ఎదుర్కొంటారు అన్నఅంశం పై ప్రధానమంత్రితో ఏమైనా సమావేశాలు జరిపారా?అని యాంకర్ అడగగా,అవును,మా వ్యూహాలు మాకున్నాయి.వాటిని బహిరంగంగా చర్చించలేను.కానీ,ఎలాంటి పరిస్థితులకైనా మేము సిద్ధంగా ఉన్నాం'అని ఆయన బదులిచ్చారు.తాలిబన్ల నిర్ణయాల వెనుక ఢిల్లీ స్పాన్సర్‌షిప్ ఉంది కొన్నిరోజుల క్రితంకూడా ఖవాజాఆసిఫ్ ఇలాంటి ఆరోపణలే చేశారు. ఆఫ్ఘనిస్థాన్‌లోని తాలిబన్ ప్రభుత్వం తమపై భారత్ తరఫున ప్రాక్సీ యుద్ధం చేస్తోందని ఆయన ఆరోపించారు.ప్రస్తుతం ఢిల్లీ కోసం కాబూల్ ప్రాక్సీ (పరోక్ష) యుద్ధం చేస్తోంది. తాలిబన్ల నిర్ణయాల వెనుక ఢిల్లీ స్పాన్సర్‌షిప్ ఉంది"అని ఆయన అన్నారు. పాకిస్థాన్‌ఆఫ్ఘనిస్థాన్ సరిహద్దుల్లో గత వారం రోజులుగా తీవ్ర ఘర్షణలు జరుగుతున్నాయి. ఈ ఘర్షణల్లో ఇరువైపులా సైనికులు, పౌరులు డజన్ల సంఖ్యలో మరణించారు. ఈ నేపథ్యంలో బుధవారం ఇరు దేశాలు 48 గంటల పాటు కాల్పుల విరమణకు అంగీకరించాయి.

## డూడ్ మూవీ రివ్యూ దీపావళి ఎంటర్‌టైన్‌మెంట్




**టాలీవుడ్,అక్టోబర్17:**డూడ్ ఒక లైట్ హార్టెడ్ రొమాంటిక్ కామెడీ.కొన్ని సందర్భాల్లో నవ్వులు, సరదా, చార్మ్ ఇస్తుంది,కానీ సాగే టోన్ మరియు భావోద్వేగ లోతులో కొంచెం అస్థిరత ఉంటుంది. పండుగ సీజన్ కోసం సరదాగా చూడదగిన సినిమా అని చెప్పవచ్చు.కథనం: సినిమా కథ ఒక యువకుడు ప్రేమ,వ్యక్తిగత లక్ష్యాలు,సామాజిక అంచనాలను ఎదుర్కొంటూ జీవనం సాగించే ప్రయాణం చుట్టూ తిరుగుతుంది.ఆరంభం కొంత నెమ్మదిగా ఉంటుంది,సన్నివేశాలు స్వతంత్రంగా కనపడతాయి,మరియు టోన్ కొంత అస్థిరంగా ఉంటుంది.అయితే,ఇంటర్వెల్ ముందు భాగం హాస్యం,వేగం చేర్చడం వల్ల మొదటి హాఫ్ బాగా ఆసక్తికరంగా మారుతుంది.రెండవ భాగం:రెండవ హాఫ్ ఆ ఉత్సాహాన్ని కొనసాగించలేకపోతుంది. కథ ఫార్ములా పద్ధతిలోకి మారుతుంది, కొన్ని భావోద్వేగ ప్రయత్నాలు ఉన్నా, లోతు తక్కువగా ఉంటుంది. కాస్తికాస్ట్ ఆధారిత అంశాలు కూడా కథలో సరిగ్గా మిళితం కాలేదు.నటీనటుల ప్రదర్శన:ప్రదీప్ రంగనాథన్ తన కామిక్ టైమింగ్,సహజ నటనతో బాగానే నటించాడు. మమితా బాజు తో కెమిస్ట్రీ మంచి అనిపిస్తుంది. సరథ్ కుమార్ సపోర్టింగ్ రోల్‌లో బాగుంది. హ్రిదు హరూన్ తన పాత్రలో సరిగ్గా కనిపించాడు.సాంకేతిక అంశాలు :సినిమాటోగ్రఫీ రంగులు, కాంతి బాగా చూపిస్తుంది. ఎడిటింగ్‌లో కొంత అచానక మార్పులు ఉన్నా, మొత్తం దానిని అంగీకరించవచ్చు. బ్యాక్‌గ్రౌండ్ సంగీతం కొన్ని సన్నివేశాలకు బాగా సరిపోయింది,కానీ భావోద్వేగాలను పూర్తిగా పెంచలేకపోయింది.సంగీతం:కొలీవుడ్ డెబ్యూ చేసే సాయి అభ్యంకర్ సంగీతం చక్కగా ఉంది.కొన్ని పాటలు మరియు బ్యాక్‌గ్రౌండ్ సంగీతానికి కావలసిన ఉత్సాహం ఇచ్చాయి.ప్రేక్షకుల ప్రతిక్రియలు:మొదటి భాగం ఉత్సాహభరితంగా ఉంది, చార్మ్‌తో ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది.రెండవ భాగం కొంచెం ఊహించదగ్గ విధంగా ఉందని,కథనం మరియు స్క్రీన్‌ప్లే కొంత నిరాశపరిచింది.ప్రధాన సమీక్షలు:మొదటి భాగం బాగుంది,రెండవ భాగం సగటు స్థాయిలో ఉంది.ఇంటర్వెల్ వరకు కామెడీ,రొమాన్స్,ట్విస్ట్‌లుబాగా ఉన్నాయి.రెండవ భాగంలో స్క్రీన్‌ప్లే కొంత నిరాశపరిచింది.ముగింపు: డూడ్ కొన్ని నవ్వులు,ఆకర్షణీయమైన సన్నివేశాలు ఇస్తుంది,కానీ క్రమానుగుణంగా ప్రేక్షకులను ఆకట్టుకోవడంలో కొంచెం లోటు ఉంది. పండుగ సీజన్ కోసం చూడదగ్గ సినిమా.

## సెన్సార్ పూర్తి చేసుకున్న కెర్యాంప్




**టాలీవుడ్,అక్టోబర్17:**యంగ్ హీరో కిరణ్ అబ్బవరం ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం కెరాంప్ సెన్సార్ కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేసింది.ఈ సినిమా సెన్సార్ బోర్డు పరిశీలనలోకి వెళ్లిన తర్వాత ఏ సర్టిఫికెట్ ను పొందింది.ఈ విషయం గురించి కిరణ్ అబ్బవరం స్వయంగా మాట్లాడుతూ,తనకు కొంత ఆశ్చర్యంగా అనిపించిందని వ్యక్తం చేశారు.సినిమా ప్రధానంగా యాక్షన్,రొమాన్స్,డ్రామా కలిగిన అంశాలపై రూపొందించబడింది. కొన్ని బోల్డ్ డైలాగ్స్,రొమాంటిక్ సన్నివేశాలు ఉండటం వల్లే సెన్సార్ బోర్డు ఏ సర్టిఫికెట్ జారీ చేసింది అని హీరో వివరించారు. సినిమాలో కొన్ని బోల్డ్ డైలాగ్స్,రొమాంటిక్ సన్నివేశాలు ఉండటం వల్లే ఈ సర్టిఫికెట్ వచ్చిందని,కానీ సినిమా మొత్తం కుటుంబ ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.ఇటీవల ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ,కెరాంప్ చిత్రం పూర్తిస్థాయి వినోదాత్మక చిత్రమని కిరణ్ తెలిపారు.సినిమాలో యూత్‌కు నచ్చే అంశాలతో పాటు ఫ్యామిలీ ఫీల్ కూడా ఉంటుంది.తన పాత్ర చాలా ఎనర్జిటిక్‌గా ఉంటుందని అందుకే ఏ సర్టిఫికెట్ రావడం కొంచెం సర్ప్రైజింగ్‌గా అనిపించింది,అని ఆయన పేర్కొన్నారు.ఈ చిత్రంలో తన పాత్ర చాలా ఎనర్జిటిక్‌గా ఉంటుందని, ప్రేక్షకులను తప్పకుండా ఆకట్టుకుంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.సినిమాలోని ఓ కీలకమైన కామెడీ ఎపిసోడ్ గురించి కిరణ్ ప్రత్యేకంగా ప్రస్తావించారు.సెకండాఫ్‌లో వచ్చే మొదటి 10 నిమిషాల హాస్పిటల్ ఎపిసోడ్ ప్రేక్షకులను కడుపుబ్బా నవ్విస్తుంది.ఆ సమయంలో థియేటర్లలో నవ్వులు ఆగవు,అని ఆయన అన్నారు. పూర్తి కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన ఈ చిత్రం, ప్రేక్షకులకు మంచి వినోదాన్ని పంచుతుందని చిత్రబృందం నమ్మకంతో ఉంది.జైన్స్ నాని దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో కిరణ్ అబ్బవరం సరసన యుక్తి తరేజా హీరోయిన్‌గా నటించింది.సుమారు 2 గంటల 20 నిమిషాల నిడివితో రూపొందిన ఈ సినిమాను రాజేష్ దండా, శివ బొమ్మకు నిర్మించారు.సాయి కుమార్,నరేష్ విజయకృష్ణ,కామ్నా జెత్మలానీ,వెన్నెల కిశోర్ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషించారు.సాయి కార్తీక్ సంగీతం అందించారు. ఇప్పటికే విడుదలైన ట్రైలర్,పాటలకు మంచి స్పందన లభించగా,అక్టోబర్ 18న దీపావళి కానుకగా ఈ చిత్రం థియేటర్లలో విడుదల కానుంది.కాగా,ఈ చిత్రం టికెట్ బుకింగ్స్ నేడు ప్రారంభం అయ్యాయి.

## నేటి నుంచి ఓటీటీలో స్ట్రీమింగ్ కానున్న కిష్కింధపురి





**టాలీవుడ్,అక్టోబర్16:** హీరో బెల్లంకొండ శ్రీనివాస్ నటించిన తాజా చిత్రం కిష్కింధపురి ఎట్టకేలకు ఓటీటీలోకి చేరింది.ఈ చిత్రాన్ని జీ 5 సొంతం చేసుకున్నది,దీంతో ప్రేక్షకులు నేటి నుండి సినిమాను చూడవచ్చు.థియేటర్‌లో ఈ చిత్రం చూడనివారికి ఇది పెద్ద అవకాశం.కిష్కింధపురి హర్రర్‌థ్రిల్లర్ శైలి చిత్రంగా రూపొందించబడింది. సెప్టెంబర్ 12న థియేటర్లలో విడుదలైన తర్వాత, సినిమాకు మంచి రెస్పాన్స్ లభించింది.బెల్లంకొండ శ్రీనివాస్ చేసిన రాఘవ్ పాత్ర, ప్రేక్షకుల్ని మెప్పించింది.రాక్షసుడు చిత్రం తర్వాత పెద్ద హిట్ లేని బెల్లంకొండకి ఈ చిత్రం ఊరట ఇచ్చింది. సెప్టెంబర్ 12న థియేటర్లలో విడుదలైన ఈ హర్రర్‌థ్రిల్లర్ చిత్రం, థియేటర్‌లో మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. హీరో రాఘవ్ పాత్రలో బెల్లంకొండ శ్రీనివాస్,హీరోయిన్ మైథిలి పాత్రలో అనుపమ పరమేశ్వరన్ కీలక పాత్రలు పోషించారు.కథేంటంటేమామూలు కథను థ్రిల్‌గా మార్చే స్క్రీన్‌ప్లే,అనుపమ పరమేశ్వరన్ ప్రదర్శించిన నటన సినిమాను ప్రత్యేకంగా నిలిపింది. ఘోస్ట్ వాకింగ్ అనే పేరుతో థ్రిల్ ను కోరుకునే వారి కోసం లేని దెయ్యాలను ఉన్నాయని నమ్మిస్తూ ఘోస్ట్ హౌసెస్ లోకి టూర్లు కండక్ట్ చేస్తుంటారు హీరో (పాత్ర పేరు రాఘవ),హీరోయిన్లు ( హీరోయిన్ పాత్ర పేరు మైథిలి).ఈ క్రమంలో కిష్కింధపురి అనే ఒక ఊరికి 11 మంది బ్యాచ్ తో కలిసి సువర్ణమాయ అనే రేడియో స్టేషన్ కు వెళ్తారు.అక్కడనుండి కథ మలుపు తీసుకోవడంతో మూవీ ఇంట్రెస్ట్‌గా మారుతుంది.దెయ్యంలా మారిన వేదవతి ఎవరు. ఎందుకు అందరిని చంపాలనుకుంటుంది.వీరితో పాటు వెళ్లిన చిన్న పిల్లను కాపాడటానికి ప్రాణాలు కూడా లెక్క చెయ్యకుండా హీరో ఏమి చేసాడు అనేది చిత్ర కథ.

## తెలుసుకదా మూవీ రివ్యూ




**టాలీవుడ్,అక్టోబర్16:**తెలుసుకదా మూవీ రివ్యూ: సిద్ధు జొన్నలగడ్డ,రాశీ ఖన్నా,శ్రీనిధి శెట్టి నటనపై ప్రేక్షకుల స్పందన,తెలుసుకదా తాజా తెలుగు రొమాంటిక్ డ్రామాచిత్రం అక్టోబర్17,2025న థియేటర్లలో విడుదలైంది.ఈ సినిమాలో సిద్ధు జొన్నలగడ్డ, రాశీ ఖన్నా,శ్రీనిధి శెట్టి ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ సినిమాను నీరజ కోనా తన తొలి దర్శకత్వ ప్రయత్నంగా తెరకెక్కించగా, టి.జి. విశ్వప్రసాద్ మరియు వివేక్ కుచిభొట్ల నిర్మాతలుగా పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై నిర్మించారు.ప్రేమ,కుటుంబం,వ్యక్తిగత మార్పు వంటి అంశాలను ఆవిష్కరించే ఈ కథలో ఓ వ్యక్తి త్రిభుజ ప్రేమకథలో ఇరుక్కొని ఎదుర్కొనే భావోద్వేగ ప్రయాణాన్నిచూపించారు.కథ, సాంకేతిక బృందం తెలుసుకదా కథ ఒక వ్యక్తి చుట్టూ తిరుగుతుంది,అతను ఇద్దరు మహిళలతో ఉన్న భావోద్వేగ సంబంధాలను,తన వ్యక్తిగత ఆత్మ పరిశీలనను ఎదుర్కొంటూ జీవితంలోముందుకుసాగుతాడు.కథలోరొమాన్స్, భావోద్వేగం,ఆత్మవికాసం అనే అంశాలను కలిపి చూపించబడింది.ప్రధాన తారాగణంలో సిద్ధు జొన్నలగడ్డ,రాశీ ఖన్నా,శ్రీనిధి శెట్టి నటించగా,హర్ష కెముడు కీలకపాత్రలో కనిపిస్తారు.ఈచిత్రం ద్వారా నీరజకోనా దర్శకురాలిగా పరిచయం అవుతున్నారు.సంగీతాన్ని థమన్‌ఎస్ అందించగా, సినిమాటోగ్రఫీని జ్ఞానశేఖర్ వి.ఎస్.ఎడిటింగ్‌ను నవీన్ నూలి చేశారు.కాస్ట్యూమ్ డిజైన్ శీతల్‌శర్మ,లంకాసంతోషి,ప్రొడక్షన్ డిజైన్ అవినాష్‌కొల్లా చేత నిర్వహించబడిoది.ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా ఎస్. వెంకటరత్నం మరియు సుకుమార్ కిన్నెరా,చీఫ్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా సుజిత్ కుమార్ కొల్లీ, సహాయక ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా రాజ్‌శ్రీయన్‌ఉన్నారు.మార్కెటింగ్‌సమన్వయాన్ని ఫస్ట్ షో టీమ్ నిర్వహించగా, మేఘ శ్యామ్ పతాడ చీఫ్ కోఆర్డినేటర్‌గా వ్యవహరించారు.ప్రేక్షకుల స్పందన-రివ్యూలు సినిమా విడుదలైన వెంటనే ప్రీమియర్‌షోలు చూసిన ప్రేక్షకులు సోషల్ మీడియా వేదికతమ అభిప్రాయాలను పంచుకుంటున్నారు.ఈ స్పందనలు సినిమా కథనం,నటన, మరియు భావోద్వేగ గాఢతపై మొదటి అంచనాలను చూపిస్తున్నాయి.కొంతమంది సిద్ధునటనను మ్యాచ్యూర్ అండ్ ఇమోషనల్"గా అభివర్ణించగా, మరికొందరు రాశీ ఖన్నా-శ్రీనిధి శెట్టి మధ్య సన్నివేశాలను "బ్యాలెన్స్డ్ అండ్ బ్యూటిఫుల్"గా అన్నారు.అయితే కొంతమంది కథనం కొంచెం నెమ్మదిగా సాగిందని వ్యాఖ్యానించారు.సోషల్ మీడియాలోని ఈ మొదటి స్పందనలు సినిమా థియేట్రికల్ రన్‌పై ప్రభావం చూపుతాయా అనే దానిపై ఫిల్మ్ ట్రేడ్ విశ్లేషకులు దృష్టి పెట్టారు.

## క్రికెట్‌లో నూతన ఫార్మాట్ ఆవిష్కరణ




క్రికెట్ ప్రపంచంలోకి మరో విభిన్న ఫార్మాట్ అడుగుపెట్టింది.ఇప్పటికే ఉన్న టెస్ట్,వన్డే, టీ20 ఫార్మాట్‌ల సరసన ఇకపై టెస్ట్ ట్వంటీ చేరనుంది. టెస్ట్ మ్యాచ్‌లలోని వ్యూహాత్మక విధానం,టీ20 మ్యాచ్‌లలోని వేగాన్ని మేళవించి ఈ కొత్త ఫార్మాట్‌ను రూపొందించారు. యువతరాన్ని ఆకర్షించడమే లక్ష్యంగా ఈ ఛాంపియన్‌షిప్‌ను ప్రవేశపెడుతున్నారు. ముంబైలో జరిగిన ఒక కార్యక్రమంలో క్రికెట్ దిగ్గజాలు మాథ్యూ హేడెన్, హర్భజన్ సింగ్, ఏబీ డివిలియర్స్ మరియు వెస్టిండీస్ లెజెండ్ సర్ క్లైవ్ లాయిడ్ ఈ నూతన ఫార్మాట్‌ను అధికారికంగా ఆవిష్కరించారు.ఏమిటీ టెస్ట్ ట్వంటీ ఫార్మాట్? "టెస్ట్ ట్వంటీ ఫార్మాట్ యొక్క ముఖ్య లక్షణాలు:ఓవర్ల సంఖ్య: ఒక మ్యాచ్‌లో మొత్తం 80 ఓవర్లు ఉంటాయి.ఇన్నింగ్స్ నిర్మాణం: టెస్టు మ్యాచ్‌ల మాదిరిగానే ప్రతీ జట్టు రెండు ఇన్నింగ్స్‌లు ఆడుతుంది.పరిమితి: ప్రతి ఇన్నింగ్స్ కేవలం 20 ఓవర్లకే పరిమితమవుతుంది.స్కోరింగ్: మొదటి ఇన్నింగ్స్‌లో చేసిన స్కోరు రెండో ఇన్నింగ్స్‌లో చేసిన స్కోరుకు కలుస్తుంది. దీని ద్వారా ఆటగాళ్లు టెస్ట్ క్రికెట్ తరహాలో ఆలోచిస్తూ,టీ20 వేగంతో ఆడాల్సి వస్తుంది.ఫలితంగా మ్యాచ్ ఫలితం త్వరగా తేలడంతో పాటు, టెస్ట్ క్రికెట్‌లోని అసలైన స్ఫూర్తి నిలిచి ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. భారత్‌లోనే తొలి రెండు సీజన్లు:టెస్ట్ ట్వంటీ మొదటి ఎడిషన్ 2026 జనవరిలో ప్రారంభం కానుంది. ఈ ఛాంపియన్‌షిప్‌లోని తొలి రెండు సీజన్లకు భారతదేశమే ఆతిథ్యం ఇవ్వనుంది. ఆ తర్వాత దీనిని "టూరింగ్ లీగ్"గా మార్చి, క్రికెట్ ప్రాబల్యం తక్కువగా ఉన్న ఇతర దేశాలకు తీసుకెళ్లాలని నిర్వాహకులు యోచిస్తున్నారు.నిర్వాహకుడు గౌరవ్ బహిర్వాని మాట్లాడుతూ,భారతదేశం క్రికెట్‌కు అతిపెద్ద మార్కెట్, అందుకే ఇక్కడ ప్రారంభిస్తున్నాం.యువ క్రీడాకారులకు ఇతర దేశాల్లో ఆడే అవకాశం కల్పించడమే మా లక్ష్యం.అని పేర్కొన్నారు.ముఖ్యంగా 13 నుంచి 19 ఏళ్ల మధ్య వయసున్న యువత తమ గుర్తింపు కార్డు చూపించి ఉచితంగా స్టేడియంలోకి ప్రవేశించవచ్చని ఆయన వివరించారు.వెస్టిండీస్ దిగ్గజం సర్ క్లైవ్ లాయిడ్ మాట్లాడుతూ,ఈ కొత్త ఫార్మాట్ టెస్ట్ క్రికెట్‌కు పునరుజ్జీవం కల్పించడంలో సహాయపడుతుందని నేను నమ్ముతున్నాను. ఆటగాడి అసలైన సత్తా టెస్టుల్లోనే తెలుస్తుంది.అందుకే దీనికి నా పూర్తి మద్దతు ఉంటుంది" అని తెలిపారు.

## బీసీసీఐ కీలక పదవిలో తెలుగు వ్యక్తి చాముండేశ్వరనాథ్




భారత క్రికెట్ నియంత్ర మండలి (బీసీసీఐ)అపెక్స్ కౌన్సిల్ సభ్యుడిగా తెలుగు తేజం, మాజీ రంజీ క్రికెటర్ వాకిన చాముండేశ్వరనాథ్ ఎన్నిక కావడం తెలుగు రాష్ట్రాలకు గర్వకారణంగా మారింది.భారత క్రికెటర్ల అసోసియేషన్(ఐసీఏ) ప్రతినిధిగా ఆయనఎంపికయ్యారు.బుధ,గురువారాల్లో జరిగిన ఐసీఏ ఈ ఓటింగ్‌లో చాముండేశ్వరనాథ్‌కు మద్దతు లభించింది. మొత్తం838 మంది క్రికెటర్లు ఓటువేయగా, అందులో చాముండేశ్వరనాథ్‌కు 755 ఓట్లు,ఆయన ప్రత్యర్థి రాజేశ్ జడేజాకు కేవలం 83 ఓట్లు మాత్రమే వచ్చాయి. ఈ భారీ మెజారిటీతో చాముండేశ్వరనాథ్ విజయం సాధించి బీసీసీఐ అపెక్స్ కౌన్సిల్‌లో చోటు దక్కించుకున్నారు.బీసీసీఐ అపెక్స్ కౌన్సిల్‌లో చాముండి ఐసీఏ ప్రతినిధిగా మూడేళ్లు కొనసాగనున్నారు. మహిళా క్రికెటర్ల తరఫున సుధా షాకు ఈ అవకాశం దక్కింది. ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్‌లో ఐసీఏ ప్రతినిధిగా శుభాంగి దత్తాత్రేయ కులకర్ణి ఎంపికయ్యారు.ఆంధ్రప్రదేశ్‌లోని రాజమండ్రికి చెందిన చాముండేశ్వరి నాథ్ ఆంధ్రప్రదేశ్‌లోని రాజమండ్రికి చెందిన చాముండేశ్వరి నాథ్.ఆంధ్ర జట్టు తరఫున ఫస్ట్ క్లాస్ క్రికెట్ ఆడారు.197892 మధ్య కాలంలో మొత్తం 14 సీజన్ల పాటు దేశవాళీ క్రికెట్‌లో ఆంధ్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించారు.44 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌ల్లో 1818 పరుగులు చేశారు.ఇందులో 4 శతకాలతో పాటు 8 హాఫ్ సెంచరీలు ఉన్నాయి.ఆంధ్ర జట్టుకు కెప్టెన్‌గా కూడా వ్యవహరించారు.ఆటగాడిగా వీడ్కోలు పలికిన అనంతరం ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్(ఏసీఏ)తో పాటు బీసీసీఐ,బీసీసీఐ జూనియర్ సెలెక్షన్ కమిటీ ఛైర్మన్‌గా ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్‌లో పలు పదవులు చేపట్టాడు.ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2009లో భారత జట్టుకు మేనేజర్‌గా పని చేశారు. బీసీసీఐ జూనియర్ సెలెక్షన్ కమిటీ ఛైర్మన్‌గా,ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్‌లో సెక్రటరీ, సెలెక్షన్ కమిటీ ఛైర్మన్, ఆంధ్ర అండర్ 19,మహిళల జట్ల సెలెక్టర్‌గా కూడా బాధ్యతలు చేపట్టారు.వ్యాపార వేత్త అయిన చాముండీ.ఇండియన్ బ్యాడ్మింటన్ లీగ్‌లో ముంబై మాస్టర్స్ జట్టుకు కో ఓనర్‌గా ఉన్నారు. హైదరాబాద్ బ్యాడ్మింటన్ అసోసియేషన్‌తో పాటు తెలంగాణ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కూడా బాధ్యతలు నిర్వర్తించారు.భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ కు చాముండీ మంచి స్నేహితుడు.అంతర్జాతీయంగా సత్తా చాటే ఆటగాళ్లకు చాముండీ ఖరీదైన కార్లను బహుమతిగా అందిస్తూ వారిని మరింత ప్రోత్సహిస్తాడు.

## గుజరాత్ మంత్రి వర్గంలో క్రికెటర్ జడేజా భార్య కు చోటు



**న్యూఢిల్లీ, అక్టోబర్17:**టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా భార్య రివాబా జడేజా గుజరాత్ రాజకీయాల్లో మరో కీలక మైలురాయిని చేరుకున్నారు.నేడు గుజరాత్ ప్రభుత్వం కేబినెట్ విస్తరణలో రివాబాకు మంత్రి పదవి ఆఫర్ చేయబడింది.ఈ నియామకం భారతీయ రాజకీయాల్లో,అలాగే క్రికెట్ అభిమానుల వర్గంలో ప్రత్యేక ఆసక్తిని రేకెత్తిస్తోంది.కొంతకాలంగా గుజరాత్ రాష్ట్ర రాజకీయాల్లో చురుగ్గా ఉంటున్న రివాబా, సామాజిక కార్యక్రమాలు,ప్రజా సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ స్థిర రాజకీయ ప్రస్థానంను ఏర్పరచుకున్నారు.ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వంలో మంత్రిగా బాధ్యతలు చేపట్టడం ఆమె రాజకీయ ప్రస్థానం మరో అత్యున్నత స్థాయికి చేరిందని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.రివాబా జడేజాకు మంత్రి పదవి దక్కడం పట్ల ఆమె మద్దతుదారులు, రవీంద్ర జడేజా అభిమానులు సోషల్ మీడియా వేదికగా హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలుపుతున్నారు.క్రీడా నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి రాజకీయాల్లోనూ రాణించడంపై ప్రశంసలు కురుస్తున్నాయి.

## భారత నదులే దేశ అభివృద్ధికి పునాది



**న్యూఢిల్లీ, అక్టోబర్ 17:**ప్రధాని నరేంద్ర మోదీ భారతదేశంలోని జలమార్గాల ప్రాధాన్యతపై ప్రత్యేకంగా వ్యాఖ్యానించారు.కేంద్ర మంత్రి శర్బానంద్ సోనోవాల్ రాసిన వ్యాసాన్ని ప్రధాని తన సోషల్ మీడియా ఖాతా ద్వారా పంచుకొని,నదులు కేవలం పునరుజీవం పొందిన వారసత్వ చిహ్నాలు మాత్రమే కాకుండా,దేశ ఆర్థిక, రవాణా,పర్యాటక రంగాల అభివృద్ధికి కీలక రహదారులుగా మారిందని గుర్తుచేశారు.గతంలో మన దేశంలో 5 జాతీయ జలమార్గాలే ఉండగా, ప్రస్తుతం వాటి సంఖ్య 111కి పెరిగి,32 మార్గాలు ఇప్పటికే సక్రియంగా పని చేస్తున్నాయి.201314లో కేవలం 18 మిలియన్ టన్నుల సరుకు రవాణా 202425 నాటికి 145 మిలియన్ టన్నులకె చేరింది.దీని వల్ల ఇంధన వినియోగం తగ్గడం,కాలుష్యం నియంత్రణ,చౌకైన రవాణావంటి ప్రయోజనాలు వచ్చాయని ప్రధానిమోదీ పేర్కొన్నారు.అదేవిధంగా,నదీ పర్యాటక రంగం(రివర్ టూరిజం) కూడావేగంగా అభివృద్ధి చెందుతోందని చెప్పారు.దశాబ్దం క్రితం కేవలం5 క్రూయిజ్ నౌకలు ఉండగా,ఇప్పుడు 13 జలమార్గాల్లో 25క్రూయిజ్‌నౌకలుసేవలందిస్తున్నాయి. ప్రధాన నదీలైన గంగా,బ్రహ్మపుత్ర, కేరళ బ్యాక్‌వాటర్స్ వంటి ప్రాంతాలు ఈ రంగంలో ముందున్నాయి.అలాగే,వారణాసి,కోల్‌కతా,పాట్నా,గౌహతి వంటి టెర్మినల్లను ఆధునికీకరిస్తున్నామని ఆయన వివరించారు. ప్రధాని మోదీ జలమార్గాల అభివృద్ధి ద్వారా భారతదేశానికి కొత్త రవాణా మార్గాలను,పర్యాటక అవకాశాలను సృష్టించడం,మరియు ఈరంగంలో కొనసాగుతున్న పురోగతిని గమనించడం ఎంతో ముఖ్యమని అభిప్రాయపడ్డారు.